# జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి



### జలుబును పోగొట్టుకోవచ్చు


ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, తలభారం, గొంతు నొప్పి, గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి <u>ఉపశమనానికి</u> ఓ మార్గం <u>ఉంది</u>.

### జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్టు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి.

### కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.



# కోల్డరిన్

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది

CASRC.64.212 TL


నారాయణరావు గారింటో డిన్నర్‌కి వెళ్లాం సంధ్య, నేనూ. అందుకే అనిపిస్తుంది - ఆ రోజు అలా వెళ్ళి వుండకపోతే ఈ కథంతా జరిగి వుండేది కాదని. సంధ్యతో ఓ వారం రోజులపాటు పోట్లాట వచ్చి వుండేది కాదని

ఆ రోజు ప్రొద్దుట నారాయణరావు టెలిఫోన్ చేసాడు ఆఫీసుకి. "మాడ-వోయ్ సుబ్బారావు! ఇవ్వాళ రాత్రికి మీరు మాయింటికి రావాలి."

నారాయణరావు, నాకీ జీవిత ప్రయాణంలో కలిసిన ఒక మిత్రుడు. అయితే అంత సన్నిహితత్వము, చనువూ వున్న మనిషి కాదు. అందుకే అంత సడన్‌గా ఆహ్వానిస్తుంటే ఏదో పెద్ద విశేషం వుండే వుంటుందని అనిపించింది నాకు. అదే అడిగాను.

"మా ఫస్ట్ వెడ్డింగ్ అనివర్సరీ..." అన్నాడు కొంచెం సిగ్గు పడుతున్నట్టుగా.

"వెరిగుడ్ మెనీ హాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే" అన్నాను అభినందిస్తూ.

"మరి తప్పకుండా రావాలి" నాకు మాట్లాడే అవకాశాన్ని ఇవ్వకుండా ఫోన్ పెట్టేసాడు.

కొంచెం సేపటి వరకూ నా ఆలోచనల్లో నారాయణరావు, అతనిభార్య సుమిత్ర చోటు చేసుకున్నారు. ఆ తరువాత అయిదింటివరకూ పనిలోనే వుండిపోయాను. ఆ ధ్యాసలోపడి అసలా సంగతి మర్చిపోయి వుండేవాణ్ని. కాని యింటికి వచ్చి టీ తాగుతుండగా "ఏమండీ! ఇవ్వాళ బోర్‌గావుంది. ఎక్కడికైనా వెడదాము" అని అనడంతో నాకా విషయం గుర్తుకొచ్చి చెప్పాను, ఆమెకి.


"ఒప్పుకున్నారా?" అని ప్రశ్నించింది.

ఆశ్చర్యపోయాను ఆమె ప్రశ్నకి. నవ్వు కూడా వచ్చింది. "సంధ్యా! ఇదేమన్నా తలముడకలప్రతున్న 'కొంప అంటుకు' పోయే వ్యవహారమా ఒప్పుకోవడానికి, ఒప్పుకోకపోవడానికి" అన్నాను.

సంధ్య మొహం చిన్నబుచ్చుకుందేమో చూడలేదు. "ఇంతకీ మరి ఏమిద్దాము?" అని అడుగుతుంటే విన్నాను.

# అంతర్యం

జొన్నల సుబ్బారావు



ఆపలేది తట్టలేదు నాకు. ఏంత్తైనా మగవాళ్ళకంటే ఆడవాళ్ళకే ఆడంబరాలు, మెచ్చుకోలులు ఎక్కువేమో అనిపించిందా క్షణం. "నీకు తెలుసుగా నాకటువంటి వాటితో పరిచయం లేదని" అని అన్నాను పూరుకోకుండా.

మౌనంగా వుండిపోయింది సంధ్య నాటీ పూర్తయ్యేదాకా ఖాళీకప్ టేబుల్ మీద పెట్టేసి, నాటకం పుస్తకం చేతుల్లోకి తీసుకున్నాను, మర్నాటి నించి ప్రారంభం కాబోయే రిహార్సల్స్ జ్ఞాపకం వచ్చి

"ఎందుకంత తొందర?" అంది కోపంతో సంధ్య.

"ఏమిటీ మళ్ళీ నాటకాల మీద యుద్ధమా?"

"మళ్ళీ ఏమిటి? ఎప్పుడినించో చెబుతూనే వున్నాను ఈ నాటకాలు ఒక పెద్ద వ్యసనం అని. అయినా ఎప్పటికప్పుడు కొత్తగా వింటున్నట్టు నటిస్తేనే నాకు ఒళ్ళుమంట" చిరాగ్గా వెళ్ళిపోయింది.

అంతటితో అదలా ఆగిపోవడం నాకు రిలీఫ్ నిచ్చింది. మరోగంటలో నారాయణ రావు గారింటో వున్నాము మేము.

త్వరలోనే భోజనాలు అయిపోయ్యాయి. సంధ్య, సుమిత్ర బాగా కలిసిపోయారు.

మేమిద్దరం బయట తోటలో కూర్చున్నాము. మాటల సందర్భంలో నా నాటకం సంగతి చెప్పి "అన్నట్టు! మీరు కూడా నాటకాలు వేస్తారు కదూ! మా నాటకంలో ఒక పాత్రవుంది..."

"వద్దు! మానేశాను" అన్నాడు నారాయణరావు. నాకు తెలిసినంతలో అతను నాటకాలు విపరీతంగా ఆడేవాడు. కనీసం రెండుమూడు రోజుల కొకసారైనా ఒక నాటకం చొప్పున వేసేవాడు. అసలా సందర్భంగానే నాకతడు స్నేహితుడయింది కూడాను

"ఏం?" అన్నాను వెంటనే కుతూహలంతో.

"ఒక రోజు మా యింట్లో చాలామంది ఆడవాళ్ళని పేరంటానికి పిలిచింది మా ఆవిడ అంత క్రితం రోజే నా నాటకం ఒకటి జూబిలీహాల్‌లో ప్రదర్శించడం జరిగింది. అందులో నాది విలన్ పాత్ర. ఐదు నిముషాల సేపు సాగిన ఒక రేప్ సీన్ కూడ వుంది. ఆ రోజు నే నింటికి వచ్చే సరికి వాళ్ళంతా నా గురించే మాట్లాడుతున్నారని నాకు అర్థమయ్యింది. ఇంతలోనే వాళ్ళు ఒక్కొక్కళ్ళుగా జారుకోవడం శ్రీమతి కసవిసలాడుతూ లోపలికి రావడం జరిగింది. ఆ తరువాత జరిగిన సంగతి అంత వివరంగా చెప్పాలిన అవసరం లేదనుకుంటాను. ఆరోజే మళ్ళీ నాటకాల జోలికి పోనని ఒట్టు పెట్టుకున్నాను" అన్నాడు నారాయణరావు వింతో తృప్తిగా.

ఇంతలో సంధ్య లోపలించి వచ్చి మా మాటలు విన్నదేమో నా వైపు చురుగ్గా చూసింది. ఆ తరువాత మాటల సందడిలో పడిపోయి ఆ విషయం వదిలేశాము.

ఆ రాత్రి ఇంటికి వెళ్ళిన తరవాత సంధ్య నాటకాలవల్ల వింతమంది ఎన్ని విధాల నష్టపోయారో, ఒకవేళ పేరొచ్చిన వాళ్ళున్నా ఆ పేరు వెనకాల వాళ్ళ సంసారాలు — అవీ ఎలా వున్నాయో... ఇలా ఎన్నెన్నో చెప్పింది.

ఆ మర్నాటి నుంచి నేను రిహార్సల్స్ మాననూ లేదూ, ఆమె నాపైన చేస్తున్న దాడి కూడా ఆగనూ లేదు.

ఆ తరువాత మూడు రోజుల కనుకుంటాను ఆ రోజు సాయంత్రం సునీత వచ్చి వుండకపోతే ఈ కథ పెద్ద మలుపు తిరిగి వుండేది కాదనిపిస్తుంది సునీత అందమైన

అమ్మాయే కాదు. మంచి కలుపుగోలుతనం కూడా వుంది. "సంధ్యగారు లేరా?" అని అడిగింది. కంఠం కూడా మధురంగా వుంది.

"ఎక్కడికో బయటికి వెళ్ళింది. వచ్చేస్తుందనుకుంటా. కూర్చోండి" అంటూ ఆహ్వానించి నా ఎదురుగా వున్న కుర్చీ చూపించాను.

"మీరు నవల్సు రాస్తారా?" నా చేతుల్లో వున్న కాయితాలవంక చూస్తూ అడిగింది ఆమె, కూర్చుని.

"నవల కాదిది నాటకం స్క్రిప్టు."

"మీరు నాటకాలు వేస్తారా?" ఒక నిముషం నిశ్శబ్దం తరువాత సందేహంగా అడిగింది.

నాకు తెలుసు. నటుడ్ని, రచయిత— వీళ్ళ దగ్గిరలోనే వద్దన్నా గ్లామర్ని చూస్తుంటారు జనం. ఇప్పుడు కాదు, నేను ఐదేళ్ళ క్రితం నించి నాటకాలు ఆడుతున్నప్పట్నించి నన్ను చాలామంది ఇలా అడిగేరు. అప్పుడు ఎంతో ఆనందంగా వుండేది చెప్పుకోవడానికి. రాను రాను అలవాటయిపోయింది.

"అవును" అన్నాను.

"అయ్యో!" అందామె. నా వూహ తలక్రిందులైంది. నా నట జీవితంలో నేను నటుడ్ని అని పరిచయం చేసుకోగానే చాలా మంది అభినందించేవాళ్ళు. ఆశీస్సులు తెలిపేవాళ్ళు. కొందరు నన్ను తమ వైపుకి ఆకర్షించడానికి ప్రయత్నించేవాళ్ళు. మరికొందరు నిర్లిప్తంగా వుండేవాళ్ళు. కాని ఇలా బాధ పడుతున్నట్టుగా, తియ్యగా 'అయ్యో!' అని అనడం, నేను వినడం ఫస్ట్ టైమ్.

నాలో ఏదో చిత్రమైన కదలిక. నేను నటుడ్నైతేనేం? రచయితనైతే ఈమెకేం?

"ఏం అలా అంటున్నారు? ఏదీ నా హాని!" అన్నాను.

"ఈ నాటకాలవల్ల అప్పులు పోగొట్టుకున్న వాళ్ళున్నారు. ఇళ్ళు, ఒళ్ళు గుల్ల అయినవాళ్ళు నాకు తెలుసు. చివరికి సంసారాలు చితికిపోయి, ఒక్కరివల్ల అందరి జీవితాలు నాశనమయి పోతాయి" ఆవేశంగా, ఆవేదనగా అంది సునీత.

"ఏమిటండోయ్! నాకేదో రేడియోలో ఒక అనౌన్స్‌మెంట్ బదులు ఇంకో అనౌన్స్‌మెంట్ విన్నట్టుగా వుంది. మీరు చెప్పిన వాక్యాలు తాగుడికి అయితే సరిపోతాయ్" అన్నాను ఆశ్చర్యంతో.

# ఆంతర్యం

"ఊహూ! మీకు తెలీదు. ఈ నాటకాలాడ్డమనేది కూడ ఒక వ్యసనం లాంటిదే. హాబీ, వ్యామోహంగా మారడానికి ఎన్నాళ్ళో పట్టదు" అంది మళ్ళీ.

మా సంభాషణ ఇంకా ఎలా వుండేదో కాని, ఈ లోపలే సంధ్య రావడంతో ఆగిపోయింది. నేను కాయితాలు తీసుకుని బయటికి వెళ్ళి పోగానూ చెప్పకుండా నాటకాలంటే ఇష్టంలేని ఇద్దరాడవాళ్ళకి.

ఆ రాత్రి నా నాటకాల మీద పెద్ద అస్త్రమే ప్రయోగించింది సంధ్య. రిహార్సిల్స్ అలస్యమయి పన్నెండు దాటిం తరువాత వచ్చాను. మొదట అందుకేమో అనుకున్నాను. కాని కాదు.

"మీరిక రేపట్నించి రిహార్సిల్స్‌కి వెళ్ళటానికి వీల్లేదు. రిహార్సిల్స్‌కేకాదు. అసలు నాటకాలే వెయ్యొద్దు" రాగానే అంది.

**ఆరుకోట్ల రూపాయల టెలిస్కోపు**

పశ్చిమ జర్మని దేశంలో జపాన్ దేశం వారిచ్చిన ఆర్డర్ మేరకు 6 కోట్ల రూపాయలు ఖరీదుచేసే పెద్ద టెలిస్కోపు తయారైంది. దీన్ని సూర్య మండల పరిశోధనల కోసం నిర్మించారు. ప్రపంచంలోగల అన్ని టెలిస్కోపులకన్నా యిది పెద్దది అని జపాన్‌లోని క్యోటో విశ్వ విద్యాలయం వారంటున్నారు.

నేను మామూలుగా ఊరుకున్నాను. కాని హఠాత్తుగా అంది. "మీరు నాటకాలైనా వదులుకోవాలి, లేక..."

"...పోతే..." అన్నాను. నాకు తెలుసు ఈ 'ఫిలప్ ది బ్లాంక్స్' నా ప్రాణంమీదికి తెస్తుందని.

"మీకు తెలుసు" ముఖం సీరియస్‌గా చేసుకుని లోపలికి వెళ్ళింది.

నేను బట్టలు మార్చి పడుకున్నాక మళ్ళీ అంది. "రేపట్నుంచే గుర్తుంచుకోండి" అని.

నేనేం మాట్లాడలేదు. నాకు తెలుసు ఆ 'మూడ్'లో ఇంకేం మాట్లాడదని. అదీ గాక భవిష్యత్తులో నేనేమైనా పెడదోవలు పడతానన్న భయం, ఆమెది.

ఏది ఏమైనా ఇన్నేళ్ళనించి హాబీగా పెట్టుకున్న నాటకాలని, అందులోను నాకు మంచి కీర్తి అందుకుంటున్న ఈ సమయంలో మానేయడం ఆమె అనుకున్నంత తేలిక కాదనిపించింది.

ఆ మర్నాటి వుదయం నేను ఆఫీసుకి వెళ్ళేదాకా నాతో చాలా ముభావంగా వుంది. నేనూ మౌనంగానే వుండిపోయాను. ఆ రోజు ఆఫీసులో పని ఒత్తిడి ఎక్కువవడం, సాయంత్రం ఇంటికెళ్ళకుండా అట్నించటే రిహార్సిల్స్‌కి వెళ్ళిపోయాను. గత రాత్రి సంధ్య అన్న మాటలు పూర్తిగా మరచిపోయాను.

రాత్రి నేను యింటికి వెళ్ళేసరికి, ఇల్లు తాళమేసుంది. పక్కింటి వాళ్ళు తాళంచెవి అందిచ్చి ఏదో చెప్పబోతుంటే వినిపించుకోకుండా వచ్చేసాను.

తాళం తీయగానే మొట్ట మొదట నా దృష్టి టేబిల్ మీద పడింది. అక్కడ సంధ్య నాకోసం రాసిన చీటి ఎదురు చూస్తోంది. అందులో—

"నిన్న మీకు నోటీసిచ్చాను, గుర్తుండి వుంటుందనుకుంటాను. సాయంత్రం ఏడుగంటలదాకా ఎదురుచూసి మీ ఆఫీసుకు ఫోను చేస్తే మీరు మామూలుగా రిహార్సిల్స్‌కి వెళ్ళారని తెలిసింది. అందుకే నేను మా వాళ్ళింటికి వెళ్తున్నాను. నాటకాలు మానగానే తెలియపర్చండి. వస్తాను."

సంబోధనా, సంతకం లేని ఆ చీటి చూస్తూనే తెలిసిపోయింది, సంధ్యకి ఎంత కోపం వచ్చిందో!

డ్రెస్ మార్చుకుండానే విసుగ్గా అలాగే మంచంమీద వాలిపోయాను.

ఆ మర్నాడు ఆఫీస్‌కి వెళ్ళిన తరువాత నాకోసం టెలిఫోన్

"హల్లో! సుబ్బారావు గారేనా?" అదే కంఠం తియ్యగా, మధురంగా. సునీత అని అనుకున్నా "ఎవరు?" అని అడిగాను.

"నేను సునీతని. రేపు వెళ్ళిపోతున్నాను. సాయంత్రం సంధ్యని కలసుకోవాలి. చెబుతారా?"

సంధ్య లేదు అని చెప్పాలనిపించలేదు. "ఓ!..." అన్నాను ఏదీ కాకుండా.

సాయంత్రం ఇంటికి వెళ్ళాలనిపించక పోయినా ఆమెకోసం వెళ్ళాను. అప్పటికే

## సామాన్యుని

# దీపాలారే వేళ ఏది?

సంక్రాంతి నాడు బొమ్మల కొలువుల పేరంటాలు జరుగుతున్నాయి! లైట్లారిపోయాయి. ముత్తయిదువలు, కన్నెపిల్లల, చిన్నపిల్లలూ అందరూ ఎక్కడి వాళ్ళక్కడ దుఃఖపడిపోయారు! క్రిస్మస్ నాడు దీపాలార్పలేదు కనుక విద్యుచ్ఛక్తి వాళ్ళు సంక్రాంతికికూడా మినహాయింపు యిస్తారనుకున్నారు అనుయాయులు చాలామంది. కాని మంచి టైము చూసి కరెంటు తీసి పారేస్తున్నారు- సభలూ, సమావేశాలు, చదువులు, వినోదాలు — ఒక్క సినిమాలు తప్ప— యివన్నీ ఏ వేళ యే ప్రాంతంలో కరెంటు పోతుందో తెలియక "కరెంట్ పోటు వానగకట" అని కొత్త సామెత చెప్పుకుని "లైఫ్"నీ ఎట్లాగో యెంజాయ్ చేసేస్తున్నారు - అన్ని కాలాలాగే యీ కరెంట్ కోత సీజన్ కూడా మారింది.

శీతాకాలం యిది! యిప్పుడే కరెంటు తెలారేలోగా మూడుసార్లు తీసేస్తున్నారు— యిక "సమ్మర్"లో ఎట్లా వుంటుందోనని జనం వాపోతున్నారు!

"ఇందిరమ్మ గవర్నమెంటు వొచ్చిందిగా నాన్నా! యింక లైట్లు ఆరిపోతున్నాయేం?" ఆరేళ్ళ పాప ప్రశ్న—

"ఇందిరమ్మ ప్రభుత్వమే కదమ్మా మన రాష్ట్రంలో మొదట్నించీ" అన్నాడు పాతికేళ్ళ నాన్న!

"కరెంటు పోడం కన్నా చికాకు ఏమిటంటే రోజుకోవేళ తీసి పారేయడం" అన్నదొక యిల్లాలు.

కాని వీళ్ళంతా ఎవరు? "కోనేటిరాయ గాళ్ళు—" యీ మహిళల పిల్లలు వీళ్ళా? రాజ్యాన్ని, చక్రాన్ని ఎలా తిప్పాలో చెప్పేది? పరిపాలనా యంత్రాంగం— ఓ యబ్బో! అది చాలా గొప్పది! దాన్ని త్రిప్పాల్సిన చేతులు వేరే వున్నాయి—అంటారు పెద్దలు; బైటకి అనకపోయినా, అనుకుంటారు.

చక్కెర దొరకద - యెందుకు దొరకదో ఎవ్వరికి తెలియదు -

ఒక డౌటు- చిన్న సందేహం - సామాన్య మానవునికి కలుగుతుంది సమ్మెకు నోటీసు వుంటుంది- రైళ్ళాలస్యమైతే అనౌన్సుమెంటు వుంటుంది- కాని ఇట్లాంటి నిత్యావసర వస్తువుల పంపిణీ విషయంలో అవకతవకలు, నియంత్రణలు, నిరోధాలు "కట్"లు లాంటి యిక్కట్లు ఉన్నప్పుడు- వాటి వైనం ముందుగా నోటీసు యివ్వవలసిన బాధ్యత పదరు అధికారుల మీద వుండదా?

---

ఆమె ఎదురు చూస్తోంది. తాళం తీస్తూ అసలు సంగతి చెప్పాను.

"అదేమిటి మరి నాకు ఫోనులోనే ఎందుకు చెప్పలేదు ?"

"అందమైన అమ్మాయిని రావద్దని ఎలా చెప్పమంటారు." నవ్వుతూనే లోపలి కెళ్ళి రెండు కప్పుల కాఫీ పట్టుకొచ్చాను.

'మీ స్నేహితురాలు లేకపోయినంత మాత్రాన, అతిథ్యానికి ఏమీ లోటు జరగనివ్వను లెండి' అన్నాను మళ్ళీ, ఆమె కూర్చున్నాక.

"అబ్బో! శ్రీమతిగారి మీద మాంచి కోపంగా వున్నారే" అంది ఆమె కూడా నవ్వుతూ.

ఆ తరువాత కబుర్లతో కాలం గడిపేసాము. టైము తెలీలేదు. నేను రిహార్సల్స్ సంగతి కూడా మర్చిపోయ్యాను. తొమ్మిదయ్యాక తరువాత ఆమె కంగారుగా లేచింది. నేనూ ఆమెతో పాటు బయల్దేరి, ఆమెతో పాటు హోటల్లో భోంచేసాను. ఆటు తరువాత ఆమెని ఇంటిదగ్గర దిగబెట్టి తిరిగొచ్చేసాను.

అయితే అనుకున్నట్టు వెళ్ళిపోలేదు సునీత రైల్లో రిజర్వేషన్ దొరక్క ఆగిపోయింది.

"అయితే ఇంక ఈ నాలుగు రోజులూ మీరే నాకు కంపెనీ!" అందామె తమాషాగా, స్టేషన్నించి బయటికి వస్తూ.

"ష్యూర్" అన్నాను.

నిజంగానే ఆ తరువాతి నాలుగురోజులూ ఆఫీసుకి సెలవు పెట్టి ఆమెతో గడిపాను. అయితే రాత్రిపూట రిహార్సల్స్ మానలేదు నాలుగో రోజు తప్ప. ఎందుకంటే, ఆ రోజు చీకటి పడుతూండగా చిక్కడపల్లి వెంకటేశ్వరస్వామి గుడికి వెళ్ళాం నేనూ, సునీత. దర్శనం కోసం ఒక గంట క్యూలో నిలబడిన తరవాత నేను తొందరపడసాగాను రిహార్సల్స్ కి టైమవడంతో. అయినా సునీత దర్శనం తరువాత నా పేర, సంధ్య పేర అర్చన చెయ్యమని చెప్పి పూజారి గారికి వస్తువులు అందిచ్చింది. "సునీత! మీకి చాదస్తమెందుకో అర్థం కావటంలేదు. నా కవతల నాటకం..."

"చూడండీ! అర్చన ఎందుకు చేయిస్తున్నానో తెలుసా మీకు?"

"... ... ..."

"మీరు నాటకాలు మానెయ్యాలని."

నాకు ఒక్కసారి కోపం, సునీత ప్రవర్తనకి ఆశ్చర్యం కలిగాయి.

"మీరు..." అని ఆగిపోయ్యాను ఆమె మొహం చూసి. ఆమె కళ్ళు ఆర్ద్రంగా తడిగా వున్నాయి.

"అవునండీ! మీ మంచి కోసం, మీ సంసారం కలకాలం పచ్చగా వుండడంకోసం మీరు నాటకాలు మానెయ్యాలి." ఆ కంఠంలో జీర నన్ను కదిలించింది.

"సునీతా! మీరు కూడా సంధ్యలాగా..."

"సంధ్యే కాదండీ! ప్రతి గృహిణీ ఇదే కోరుకుంటుంది. ఆఫీసు కాగానే సాయంత్రం తిన్నగా యింటికి రావాలని— తనతోను, పిల్లలతోను సరదాగా గడపాలనీ... ఇంకా ఎన్నో ఆశలు వుంటాయి. అంతేకాని ప్రతి రోజూ ఏ అర్ధరాత్రో దాటిన తరవాత రావడం, ఒక రోజు భోంచేయడం, మరో రోజు మానేయడం; నిద్రలోకూడా ఆ డైలాగులే కలవరించడం ఏ ఆడదీ సహించలేదు. మీకు తెలీదు. ఈ వ్యామోహం మిమ్మల్ని ఎంత దూరమైనా తీసుకెళ్ళగలదు. అప్పుడు వెనక్కి తిరిగి చూసుకుంటే లాభంలేదు. కనీసం నాకోసమన్నా మానెయ్యండి" వణుకుతున్న కంఠస్వరంతో ఆపుకోలేని కన్నీళ్ళ మధ్య చెప్పింది సునీత.

ఇక నేను మాట్లాడలేకపోయ్యాను. ఆమెనింటిదగ్గర దిగబెట్టేసాను అర్ధ్రవ

# సణుగుడు

దినపత్రికల్లో వో పెద్ద ప్రకటన పడుతుంది. సిగరెట్‌కాలుస్తూ అయిటార్ప్‌కండా పడుకోకండి ప్రమాదాలు— అంటూ— దానికింద గవర్నమెంటు శాఖవారు ప్రమాద నివారణకోసం ఆ ప్రకటనలు— జారీచేస్తున్నట్లు ముద్ర కూడా ఉంటుంది! అట్లాగే రైలుబండి టిక్కెట్ కొనకుండా ఎక్కితే ఏమవుతుందో— మరో ప్రకటన— కాని దేశంలో 'కరెంటు' తీసేసి దీపాలు ఆరేసే ప్రయత్నానికి ముందు— దిన పత్రికల్లో సదరు డిపార్ట్మెంటువారు చిన్న ప్రకటన వెయ్యొచ్చును— ఫలానా కారణంగా "విద్యుచ్ఛక్తి ఫలానా ప్రాంతాలలో రాదూ" అని యిందుకివ్వకూడదు— రేడియోలో పన్నులు కట్టమని, లైసెన్సులు కట్టమని— మారణాయుధాలు అప్పగించెయ్యమని చచ్చేలా ప్రకటనలు చేస్తారుగా! విద్యుచ్ఛక్తి కొరత విధింపు వివరాలు— చక్కెర కోటా విడుదల సంగతులు స్థానిక "ప్రకటనల" వార్తల్లో యెందుకు చెప్పకూడదూ?

కరెంటు, చక్కెర, కిరసనాయిలు లాంటివన్నీ "భోగలాలసత్వాన్ని" సూచించే పదార్థాలు, కనుక వాటి వినియోగాన్ని నిరుత్సాహపరిచే ప్రకటనలుచేయిస్తారేమో ననుకుందును కాని; ముందస్తుగా ప్రజలను ప్రకటనల ద్వారా పత్రికా ప్రకటనల ద్వారా హెచ్చరించడం మాత్రం చెయ్యరు — యిందుకు యివన్నీ యిట్లా "నిండుకుంటున్నాయో" "చేసిన పాపం చెబితే పోతుందన్నట్టు" చెపితే పోదూ? (వామోషినా?) కరెంట్ కోతతో వీళ్ళకి కూడా కటకట ఏర్పడి పోయింది కొన్నిచోట్ల.

పోస్టల్ రేట్‌లూ అంతే పెంచేస్తారు— పార్లమెంట్ ప్రొసీడింగ్స్ అన్నీ అందరూ చదువుకుంటారన్నట్లు! ఆ పెంచిన సంగతి— పోస్టలు డిపార్ట్మెంట్ వారికా డబ్బులేక... యిదొతున్నారా? — పేపర్సులో, సినిమా స్లయిడ్సులలో ముందుగా ప్రకటించ కూడదూ?

శుభలేఖలకీ, బుక్‌పోస్టులకీ, గ్రీటింగు కార్డులకీ బేరింగులు కట్టి తీసుకొనేవాళ్ళకి తెలుస్తుంది ఆ అవస్థ. ఏమైనా అంటే "వోటు వేశారుగా అనుభవించండి" అంటారా? — అది తప్పు. పెళ్ళు, పాలూ, కరెంటూ, చక్కెర, కిరసనాయిలూ, వీటి వైనం పత్రికల్లో ప్రకటించి ప్రజలకి చెప్పాల్సిన బాధ్యత అధికారులు తీసుకుంటే తప్ప— డిపార్ట్మెంట్స్ చేసే ప్రణాళికలు, బోనస్ డిమాండ్‌లవివాద సామాన్యుడు చస్తేళ్ళు పోసెస్తాడు— తస్మాత్ జాగ్రత్త! జాగ్రత్త!!

[విరాజీ]

# అంతర్యం

అయింతరువాత. ఆ తరువాత రిహార్సల్స్‌కి వెళ్ళలేక ఇంటికొచ్చేసాను.

ఆ మర్నాడు ఆమె వెళ్ళిపోయింది. వెళ్ళబోయ్యే ముందర ఫోన్ చేసింది.

"సుబ్బారావుగారు! నేను వెళ్ళిపోతున్నాను."

"ఐసీ!" అన్నాను.

"మీరు నాకోసం ప్రస్తుతానికి రిహార్సల్స్ మానేసారు?"

"మీకెలా తెలుసు" అడక్కుండా వుండలేకపొయ్యాను.

"అంత చెప్పింతరువాత, మీరు వెళ్ళరని నాకు తెలీదా? పాపం నాకోసం మానేసారు" అంది.

"అవును"

"మరిచిపోకండి" ఫోన్ పెట్టేసింది తియ్యగా నవ్వుతూ.

నాకేదో బాధ అనిపించింది. కాని అంతకంటే ఆశ్చర్యం ఆ సమయంలో నాకు హఠాత్తుగా సంధ్య గుర్తుకు రావడం.

ఆ మర్నాడు సంధ్య ఫోన్ చేసింది ఆఫీసుకి.

"బాగున్నారా?"

"ఊ..."

"మీ దగ్గర నించి వుత్తరమైనా రాలేదు."

"ఊ..."

"కోపం! అవునా?" చిన్నగా నవ్వుతూ అంది. తరువాత, "రిహార్సల్స్ బాగా జరుగుతున్నాయా?" నవ్వు — వికటాలిగా అంది.

"మానేసాము."

"నిజం!" ఆశ్చర్యం.

"వచ్చిచూస్తే తెలుస్తుంది."

"ఊం! డైరక్టుగా రా అని పిలవలేక నింక— అవునా?" కొంటెగా, హుషారుగా మాట్లాడుతోంది సంధ్య. నాకూ ఉత్సాహంగా వున్నా కోపం పోలేదు. నేనేం మాట్లాడలేక పోవడం చూసి "రాత్రికి ట్రైనులో వస్తున్నాను. బై" అని ఫోన్ పెట్టేసింది.

కొత్తగా వచ్చిన హుషారుతో పని చకచకా చేసుకుపొయ్యాను.

ఆ రాత్రి స్టేషన్నుంచి ఇంటి కొచ్చింతరువాత భోంచేస్తూ అడిగింది సంధ్య. "దొరగారు నాటకాలు మానెయ్యడమే నిజమయితే... ఏలా?"

నాకు, సునీతకి మధ్య జరిగిన సంగతులన్నీ వివరంగా చెప్పాను. ఆ తరువాత సంధ్య నాతో చాలా తక్కువగా మాట్లాడింది.

మర్నాడు సాయంత్రం నేను ఆఫీసునించి ఇంటికి వచ్చి, టీ తాగుతూ పేపరు చూస్తున్నాను. సరిగ్గా అప్పుడే ఈ కథకి ఒకముగింపు అంటూ జరిగింది.

సంధ్య హఠాత్తుగా టీపాయ్ మీద నా నాటకం స్క్రిప్టు కాయితాలు పడేసింది. నేనాశ్చర్యంగా సంధ్య ముఖంలోకిచూసాను.

"మీరు నాటకాలు మానడానికి వీల్లేదు!"

అయోమయంగా చూస్తూ లేచి వింటున్నాను. "సంధ్యా! ఇదేమిటి మళ్ళీ కొత్తగా..."

"అవును. మీరు మామూలుగానాటకాలు వెయ్యాలి" మళ్ళీ అదేమాట.

"మై గుడ్‌నెస్! సంధ్యా మనిద్దరిలో ఎవరికో ఒకరికి మతి పోయి వుండాలనిపిస్తోంది."

"చూడండి. మనిద్దరం భార్యాభర్తలం. మన మధ్య, ముఖ్యంగా ఇటువంటి విషయాల్లో ఇంకోళ్ళు తల దూర్చడం నాకు నచ్చదు."

అప్పుడుకాని నాకు అర్థంకాలేదు, సంధ్య అంతర్యం.